


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 182

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 29 నవంబరు 2023









జన్మదిన శుభాకాంక్షలు
మంచితనానికి మారుపేరు...వైశ్యజాతి
గర్వించదగ్గ ఆణిముత్యం ... మంచి చేయాలనే తపన...
అందరు నావాళ్ళే అనుకునే మంచి మనసున్న మారాజు...
ఆర్యవైశ్యవెల్ఫేర్ & డెవెలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్...
గౌ॥ శ్రీ కుప్పం. ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్ మెంట్ కార్పొరేషన్
టి.వి. చైతన్య
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సోషల్ మీడియా పొలిటికల్ చైర్మన్
పొన్నూరు, గుంటూరు జిల్లా

# ఓటర్ల జాబితా లో అవకతవకలు సరిచేయాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ఓటర్ల జాబితా లో అవకతవకలు సరిచేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

# జ్యోతిరావు పూలే కు ఘన నివాళి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్వర్గీయ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ షాహిద్ బాబు, కృష్ణాజిల్లా బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం జ్యోతిబా విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే పాటు పడ్డారని కొనియాడారు. బహుజనుల కోసం పాఠశాలలను స్థాపించి విద్యను అందించారని తెలియజేశారు. స్త్రీ సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు అన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించి, చిన్నతనంలోనే వితంతువులుగా మారుతున్న వారికి జీవితాన్ని ప్రసాదించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. కాబట్టి ఆ మహనీయుని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు, నాగబోయిన రవి,నిక్కు రాధాకృష్ణ, చేబోయిన కోటేశ్వరరావు, ఎం.పవన్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# గుడివాడ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాలు....



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. బీసీ సంఘం అధ్యక్షుడు దారం నరసింహారావు అధ్యక్షతన మెయిన్ రోడ్డు లోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల నేతలు పాల్గొని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా జరిగిన సభలో బీసీ సంఘాల నేతలు కొనియాడారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలుగు భాగాల్లో నిష్ణాత్తులైన ప్రముఖులను బీసీ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. బీసీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు, పట్టణ రజక సంఘ అధ్యక్షుడు నైనవరపు శేషుబాబు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు ఎం శ్రీను, బీసీ సంఘాల నాయకులు వడ్డే గోవర్ధన్ రావు, లోయ రాధాకృష్ణ, దగ్గు వెంకటేశ్వరరావు, సబ్బాని రంగారావు, డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, పల్లెబాట రాజా, కర్నాటి రాంబాబు, మచ్చ పద్మ, మూడేడ్ల ఉమా, బండారు రాధాకృష్ణ, పుల్లేటికుర్తి వినయ్, చింతలూరి సత్యనారాయణ, కాలింగ్ పేట నాగూర్ తదితర బీసీ సంఘాల నాయకులు, వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

# చిన్నారులచే పనిచేస్తే కఠిన చర్యలు - మేరీ సుజాత



**కందుకూరు,కలంకౌంటర్ :** షార్ట్ ఎన్జీవో పాన్ ఇండియా లేబర్ చైల్డ్ లో భాగంగా కొండేపి లోని హోటల్ రెస్టారెంట్లు తనిఖీ చేసిన కందుకూరు అసిస్టెంట్ లెబర్ ఆఫీసర్.మేరీ సుజాత. తనిఖీలుల భాగంగా టంగుటూరు రోడ్లో గల హోటల్లో ఒకరిని ఎన్టీఆర్ బొమ్మ సర్కిల్ హోటల్ గల ఒక చిన్నారిని గుర్తించి. పిల్లల తల్లిదండ్రులు కౌన్సిలింగ్ ఇచ్చి బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని. తల్లిదండ్రులకు కొండపి.ఎమ్ఈఓ పీ రామారావు ఆదేశించారు హోటల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత తెలిపారు. ఈ తనిఖీల్లో ఐసిడిఎస్ అధికారులు పోలీస్ సిబ్బంది విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్...
శ్రీ కుప్పం. ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్ మెంట్ కార్పొరేషన్
వారణాశి శ్రీనివాస గుప్త
ఆర్గనైజింగ్ సెక్రటరీ :
ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం.

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ కుప్పం ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
పమిడిమర్రి తిరుపాలు | పమిడిమర్రి శ్రీనివాసరావు
పమిడిమర్రి మల్లిఖార్జునావు | పమిడిమర్రి వెంకట కృష్ణమూర్తి
పొదిలి, ప్రకాశం జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ కుప్పం ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
పసలపూడి కుమార్
తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం
వాలంటరీ కమిటీ చైర్మన్ &
ఆత్రేయపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
సోషల్ మీడియా కన్వీనర్ ర్యాలి,
ఆత్రేయపురం మండలం

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ కుప్పం ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
పెండేల. సాంబశివరావు
అధ్యక్షులు : ఆర్యవైశ్య సంఘం
కురిచేడు, ప్రకాశం జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ కుప్పం ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
పేరకం నాగాంజనేయులు
వ్యవస్థాపక అధ్యక్షులు :
అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం,
(రి.నెం.33/2023) ఒంగోలు
9010104246

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ కుప్పం ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
శ్రీ సాయిబాబా మ్యారేజ్ లింక్స్ SSML 2001
డి.వి.యస్.రావు
LIC Agent
ఫారిన్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ మా ప్రత్యేకత
ఫీజు చెల్లించిన వెంటనే సంబంధాలు చూపించబడును
పరిచయం మాది పరిశీలన మీది
నిశ్చితార్థం రోజు 50%, పెళ్లి రోజు 50%
కమీషన్ : అబ్బాయికి 4%, అమ్మాయికి 4%
Cell : 94408 38027, 70368 15240
షాపు నెం.1247, 6వ లైను, బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు - 523 001

జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి... నిరాడంబరులు..
రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ కుప్పం ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కుప్పం. ప్రసాద్ గారు
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
సోమిశెట్టి చిరంజీవి
షిరిడి సాయిబాబా సేవ సంఘం కార్యదర్శి
పృదలగిరి లక్ష్మీనరసింహస్వామి ఆర్యవైశ్య అన్న సత్ర ట్రెజరర్
V 207 A వాసవి క్లబ్స్ ట్రెజరర్
పొదిలి, ప్రకాశం జిల్లా

# ఆక్వా రైతులను కోలుకోలేని దెబ్బతీసిన ప్రభుత్వం

- టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగాన్ని ఆదుకుంటాం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్





**అమలాపురం,కలంకౌంటర్ :** జగన్ పాలనలో ఆక్వా హాలిడే ప్రకటించే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. కోనసీమ జిల్లా పేరూరు విడిది కేంద్రం నుంచి యువగళం 211వ రోజు పాదయాత్రను ఆయన ప్రారంభించారు. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో యాత్ర కొనసాగింది. ఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం ఆక్వారైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆక్వారైతులు, తమ ఆవేదనను లోకేశ్‌తో చెప్పుకొని వినతిపత్రం అందజేశారు. ఆక్వా రైతులను జగన్ ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగాన్ని ఆదుకుంటాం. ఫీడ్, సీడ్, విద్యుత్ ధరలు తగ్గేలా చర్యలు చేపడతాం. గిట్టుబాటు ధరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించిన హోంమంత్రి తానేటి వనిత



**కొవ్వూరు,కలంకౌంటర్ :** భారతదేశంలో మహిళాభ్యుదయానికి కృషి చేసిన సంఘసంస్కర్తలలో జ్యోతిరావు పూలే ప్రముఖులని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కొవ్వూరు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం పూలే చేసిన సేవలను హోంమంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేశారని, భారతదేశంలోనే తొలిసారిగా బాలికల విద్య కోసం పాఠశాలను స్థాపించారని తెలిపారు. అంతేకాకుండా బాల్య వివాహాలు వ్యతిరేకించి.. వితంతు వివాహాలను ప్రోత్సాహించారని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డా. బీ.ఆర్. అంబేద్కర్, డా. బాబు జగజ్జీవన్ రామ్ వంటి మహనీయులు చేసిన కృషి ఫలితంగానే నేడు కుల, మత, వర్ణ విభేదాలు లేకుండా విద్య అందరకూ అందుబాటులోకి వచ్చిందన్నారు.

# జాతీయ నృత్య నంది బహుమతుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవకి





కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు శ్రీ సాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ నంది నృత్య పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కూచిపూడి నృత్య పోటీల్లో గెలుపొందిన వారికి దేవకి చేతులు నంది బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శ్రీ సాయి నాట్యాంజలి ఫైన్ ఆట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పాలెంశెట్టి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నృత్య పోటీలు ఎంతో గొప్పగా నిర్వహించారని అన్నారు. వివిధ ప్రసిద్ధి చెందిన 7దేవాలయాల్లో జాతీయ నంది పురస్కారాలను అందజేసి, ఎనిమిదవ కార్యక్రమం కాణిపాకం లో నిర్వహించడం ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నృత్య కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని దేవకి తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో సురేష్ ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం దేవకిని నిర్వాహకులు నంది బహుమతితో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాణిపాక స్వయంభు వినాయక స్వామి ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, పాలక మండల సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**

# చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ సీఐడీ పిటిషన్‌పై విచారణ డిసెంబర్ 8కి వాయిదా

**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ సీఐడీ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ చేపట్టింది. డిసెంబర్ 8 లోపు కౌంటర్ దాఖలు చేయాలని, చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. తదుపరి విచారణ వరకు కేసు వివరాలు ఎక్కడా మాట్లాడవద్దని ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. చంద్రబాబు బెయిల్ రద్దు అంశం మీద సీఐడీ పిటిషన్?పై వెంటనే విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. క్వాష్ పిటిషన్ తీర్పు తర్వాతే విచారణ చేస్తామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అయితే, చంద్రబాబును అప్పటివరకు రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంచాలని సుప్రీంకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు.. స్కిల్ కేసుకు సంబంధించి మాట్లాడవద్దని చంద్రబాబుకు సూచించింది. తదుపరి విచారణ పూర్తయ్యేవరకూ ఈ కేసు గురించి మాట్లాడవద్దని చంద్రబాబుకు ఆదేశాలు జారీ చేసింది. స్కిల్ కేసు గురించి ప్రభుత్వం తరపున కూడా ఎవరూ మాట్లాడవద్దని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసులో సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు ఇరువురికీ సూచించింది. సీఐడీ పిటిషన్‌పై విచారణ డిసెంబర్ 8కి వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

# అన్నప్రసాద భవనానికి రూ 1,11,116/-లు విరాళం అందజేసిన బొగ్గవరపు బ్రదర్స్



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డు నందు ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనక కార్తీక మాసంలో మాలధారణ స్వాముల అన్న ప్రసాద వితరణ కొరకు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. మంగళవారం కీర్తిశేషులు బొగ్గవరపు శ్రీనివాసుల శ్రేష్ఠి జ్ఞాపకార్థం వారి కుమారులు బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, రమేష్ దంపతులు రూ 1,11,116/-లు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణ భవనానికి విరాళం అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, దాసరి శ్రీనివాసులు, మాదాల వెంకటేశ్వర్లు,ఉన్నం వీరాస్వామి, ఇస్కాల వెంకట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ద్రోహి జగన్ రెడ్డి...

- అంబేద్కర్ విదేశీ విద్యకు పేరు మారుస్తారా...?
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగన్మోహన్ రెడ్డి ఒకటేనా..?
- ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఏమైనట్టు...?
- టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు ,కలంకౌంటర్ :** దళితుల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 28 పథకాలను తీసివేసి రాష్ట్రంలోని దళితులను మోసం చేసిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. మంగళవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వడ్డీపల్లి లో 6వ రోజు " గతం గుర్తు చేసుకుందాం... బాబు రుణం తీర్చుకుందాం... కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ చంద్ర శేఖర్,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు ఘనస్వాగతం పలికారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... దళిత బిడ్డలు విదేశాల్లో చదువుకోవాలని గొప్ప ఆలోచనతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి శ్రీకారం చుట్టారని, ప్రభుత్వం మారి వైసిపి అధికారంలోకి వచ్చాక పేరు మార్చి జగనన్న విదేశీ విద్య అని పేరు మార్చారే తప్ప ఆచరణ లో లేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగన్మోహన్ రెడ్డి ఇద్దరు ఒకటేనా అని ప్రశ్నించారు.






# మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే - ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. కందుకూరు వైఎస్ఆర్సిపి కార్యాలయము నందు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. అలాంటి మహనీయులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, వారు చూపించిన బాటలో మనమందరం నడవాలని ఆయన అన్నారు. అలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని శాసనసభ్యులు మహీధర్ రెడ్డి అన్నారు.జ్యోతిరావ్ పూలే, అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని కొనియాడారు.విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే ని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, సూరం వేణుగోపాల రెడ్డి, రావులకొల్లు బ్రహ్మానందం, దామా వెంకటేశ్వర్లు, కుమ్మర బ్రహ్మయ్య, షేక్ రహీం, కామాక్షి నాయుడు, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ గోగినేని వెంకటేశ్వర్లు మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** డాక్టర్ గోగినేని వెంకటేశ్వర్లు మృతికి కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంతాపం తెలిపారు. వైద్య రంగంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారి అకాల మరణానికి చింతిస్తూ, డాక్టర్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.






# 104 వాహనాలకు పట్టిన గ్రహణం




**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** పిట్టలవాని పాలెం మండల కేంద్రం లో సామాజిక ఆరోగ్య కేంద్రం పేద రోగులకు అండగా ఉంటూ వైద్య సేవలు అందిస్తుంది. ఇప్పుడు నూతన భావనం కూడా సుమారు7కోట్ల రూపాయలతో నిర్మాణం చేసి పిట్టలవాని పాలెం చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి చేశారు. కానీ ఇక్కడ ఇంత అభివృద్ధి జరువుతున్న పారిశుధ్యం మాత్రం అధ్వానం గా ఉంది. దీనికి నిదర్శనమే ఆ ఆరోగ్యకేంద్రం లో కాలం చెల్లిన104 వాహనాలు.ప్రజలకు వైద్య సేవలు అందించటానికి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి అనే ఉద్దేశ్యం తో104 సేవలు ప్రవేశ పెట్టి విజయం సాధించింది.కానీ నూతన వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేయటం తో కాలం చెల్లిన వాహనాలు సామాజిక ఆరోగ్య కేంద్రం లో దిష్టి బొమ్మల లాగా మారాయి. ఈ వాహనాలకు మొక్కలు మొలిచి పాములకు ఆవాసాలు గా మారాయి. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు కూడా కేంద్రబిందువులుగా ఈ కాలం చెల్లిన వాహనాలు తయారు అయ్యాయి. అసాంఘిక శక్తులు రాత్రి వేళల్లో కార్యకలాపాలు అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

**ప్రకాష్(సూపరింటెండెంట్)....**ఉన్నతాధికారులకు ఇప్పటికే కాలం చెల్లిన వాహనాలు తరలించాలి అని తెలియపరిచాము. ప్రజలకు ఇబ్బంది లేకుండాచర్యలు చేపట్టి వాహనాలు తీసివేసే విధంగా కృషి చేస్తాం.

# రైతులకు నాణ్యమైన విద్యుత్

● రూ. 3400 కోట్లతో 850 మెగావాట్ల సోలార్ పవర్ ● ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**గుంటూరు,కలంకౌంటర్ :** ప్రతీ ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్ అంది వ్వాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయని, నేడు ప్రారంభించిన సబ్‌స్టేషన్లను స్థానికులకే అంకితం చేస్తున్నామని సీఎం అన్నారు. రైతులకు 9 గంటల విద్యుత్ పగటి పూటే ఇవ్వాలని అధికారంలోకి రాగానే నిర్ణయించామని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ రంగ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 28 సబ్ స్టేషన్లకు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ ట్రాన్స్‌కో) శ్రీకారం చుట్టింది. సీఎం జగన్ వర్చువల్ విధానంలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ . 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోంది. 28 సబ్ స్టేషన్లలో కొన్నింటిని ప్రారంభించాం, కొన్నింటి పనులు ప్రారంభిస్తాం. గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు, వీఆర్‌పురం, ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవలే తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లే లేకపోవడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయని అక్కడి వారు చెప్పారు. అక్కడ సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తూ అక్కడి ప్రజలకు అంకితం చేస్తున్నాం. 12 సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్నాం.16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. రూ.3,100 కోట్ల వ్యయంతో కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, సత్యసాయి, ప్రకాశం, గుంటూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి, కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలోని 28 ప్రాంతాల్లో 132/33 కేవీ, 220/132 కేవీ, 400/220 కేవీ, 400/132 కేవీ సామర్థ్యాలతో ఈ సబ్ స్టేషన్లు ఏర్పాటవుతున్నాయన్నారు. ట్రాన్స్‌మిషన్ కెపాసిటీని విస్తరించుకుంటూ, నాణ్యమైన విద్యుత్ ప్రతి గ్రామానికి ప్రతి రైతుకు ఇచ్చే వ్యవస్థను క్రియేట్ చేస్తున్నాం. రైతులకు 9 గంటల పాటు పగటిపూటే ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చుట్టాం. రూ.1700 కోట్ల తో ఫీడర్లను ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నాం. ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి రూ.2.4లకే యూనిట్ ధరతో సెకీతో ఒప్పందం చేసుకున్నాం. మరో 25 సంవత్సరాలపాటు రైతులకు ఎలాంటి ఢోకా లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దీనివల్లరాష్ట్ర ప్రభుత్వంపై భారం తగ్గుతుందని సీఎం వివరించారు.

# ఆర్యవైశ్య ఐక్యవేదిక కార్తీక వనసమారాధన కరపత్రం ఆవిష్కరణ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన కార్తీక వనసమారాధన కరపత్రం స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం భవనంలో ఆవిష్కరించారు.

**ఆర్యవైశ్య సంఘీయులందరికీ ఆహ్వానం..** మోటమర్రి, తాడేపల్లి, పల్లపోతు,మామిడి,గుడివాడ,సన్నిధి,మాటూరి, జల్లూరి, కొప్పర్తి, యండూరి, వేముల, వెచ్చా, మానే పల్లి, తుమ్మలపల్లి, శ్రీకాకోళపు..

ఆర్యవైశ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన కార్తీక వనసమారాధన కరపత్రం స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ సోమ యాజి వైశ్య సమాజం భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ఐక్యవేదిక నాయకులుమాజీ మున్సిపల్ చైర్మ న్ మోటమర్రి బాబా ప్రసాద్, ఐక్యవేదిక గౌరవ సల హా దారులు తాడేపల్లి మెహెర్ బాబా, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, సమాజం ప్రధాన కార్యదర్శి గుడివాడ మెహెర్ ప్రసాద్, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిధి సాయి, మాటూరి పూర్ణ, హోల్ సేల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధి జల్లూరి గోపీ, స మాజం జాయింట్ సెక్రటరీ కొప్పర్తి రవి శంకర్, వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్, వైసీపీ యూత్ విభాగం రాష్ట్ర నాయకుడు వేము ల కృష్ణ, ఆర్యవైశ్య యువజన సంఘం నగర అధ్యక్షుడు వెచ్చా గుప్తా, సమాజం ఉపాధ్యక్షుడు మానేపల్లి సత్యనారాయణ, వైసీపీ నాయకుడు తీసుకొని ఎన్ గుప్త,వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ నగరంలో ఆర్యవైశ్యులు వన స మారా ధన కార్యక్రమం లో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

**పాల్గొన్నవారు...** ఈ కార్యక్రమం లో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాకోళపు రేణుకా రాణి,ఊర సురేంద్ర, బి ఎస్ ప్రసాద్,ఆడిటర్ అన్నా మణి రత్నం, వెచ్చా సత్యనారాయణ, పద్మనాభుని నరసింహామూర్తి, ఉదయగిరి సతీష్ జయవరపు ప్రసాద్, తుమ్మలపల్లి విశాలాక్షి, ,పెరుమాళ్ళ మురళీ,మాటూరి ప్రదీప్, అన్నం అశోక్ కుమార్ తదితరులు

# జ్యోతిరావుపూలేకి నివాళులర్పించిన వెలంపల్లి



**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక భవానీపురం లోగల ఎన్టీఆర్ జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బిసిల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు వెలంపలి శ్రీనివాసరా వు ముఖ్యఅతిధిగా పాల్గొని పూలే చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ పూలే ఆశయాలను ముందుకు తీసుకువెళ్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. నాడు చదువుకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి పూలే అయి తే నేడు విద్య రంగానికి పెద్ద పీట వేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు యలకల చలపతిరావు, ఇర్ఫాన్, కోటిరెడ్డి, ఆంజనేయ రెడ్డి, మైల వరపు కృష్ణ బిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు దేరంగుల రమణ, మజ్జి శ్రీదేవి శ్రీనివాస్, సైకం సాయి బాబు, మంజు భార్గవి, భట్టిపాటి శివ, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్, డైరెక్టర్లు తనబుద్ది చంద్ర శేఖర్ రెడ్డి, కేసరి చిన్న సుబ్బారెడ్డి, కట్ట సత్తయ్య, జీఎంసీ బాషా, గోలగాని శ్రీనివాసరావు, యూనస్, బెవర నాగేశ్వర రావు, పెద్ది రాజారావు, కొరగంజి భాను, పోలిమెట్ల శరత్ తదితర బిసి నాయకులు పాల్గొన్నారు

# 30న ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు

**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30 తేదీన జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు తెలిపారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 9, 10 తేదీల్లో శ్రీకాకుళంలో జరుగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్ మరియు రాష్ట్ర జట్ల ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 30వ తేదీ ఉదయం 8 గంటలకు జన్మదిన ధృవికరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

# కాణిపాకం లో వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న దేవకి



కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు స్వామివారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు నరసింహులు శెట్టి సాదర స్వాగతం పలికి, ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాన్ని, వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ కాణిపాక వరసిద్ధి వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ తలపెట్టిన మంచి కార్యములో ఎటువంటి విఘ్నాలు కలగకుండా ఉండాలని దేవకి ఆకాంక్షించారు.

–రవికుమార్,9346935672









# మధిర లో మనం గెలుస్తున్నాం



**మధిర,కలంకౌంటర్ :** ఈనెల 30న జరగనున్న సాధారణ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం లో మనమే గెలవబోతున్నాం అందులో ఎలాంటి సందేహం లేదు అధైర్య పడవద్దు అపోహలకు గురికావద్దు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం జిలుగుమాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ మీరు వేసే ఓటు సాకారం కాబోతుంది. రాష్ట్ర రాజకీయాల్లో మధిర మరోచరిత్ర కాబోతుంది ఈ విషయాన్ని మధిర నియోజకవర్గ ప్రజలు మర్చిపోవద్దని రాష్ట్ర రాజకీయాల్లో మనమే కీలక భూమిక పోషించబోతున్నామని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారని తద్వారా కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని బట్టి పేర్కొన్నారు. అనవసరమైన మాటలు నమ్మి అపోహలకు గురికావద్దని మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవబోతుందని బట్టి తెలియజేశారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్కకు జిలుగుమాడు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిలుగు మాడు గ్రామంలోని కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com